క్లుప్తంగా

ఆర్థిక సాయం అందజేత



ఆర్థిక సాయం అందజేస్తున్న నాయకులు

మునుగోడు : మండలంలోని ఇప్పర్తి గ్రామానికి చెందిన ఆవుల సుగుణమ్మ అనారోగ్యంతో మృతి చెందింది. ఆమె అంత్యక్రియలకు బీజేపీ మండల నాయకుడు గోలి లింగస్వామి సోమవారం రూ. 10వేల ఆర్థిక సాయం అందజేశారు. అనంతరం మృతదేహంపై పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట బీజేపీ నాయకులు పుల్కరం సైదులు, అనిమెల నాగరాజు. అడెపు రవి, గోవిందు, శ్రీనివాస్, అనిల్, వెంకటయ్య, నరేష్ ఉన్నారు.

గ్రామ అభివృద్ధిలో యువత పాత్ర కీలకం



క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న మల్లం మహేశ్

గట్టుప్పల్ : గ్రామ అభివృద్ధిలో యువకుల పాత్ర కీలకంగా ఉండాలని డీవైఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లం మహేశ్ అన్నారు. ఆయన మండలం పరిధిలోని వెల్మ కన్నె గ్రామంలో ఉగాది, రంజాన్ సందర్భంగా డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన క్రీడలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి కట్ట లింగస్వామి, మండల కార్యదర్శి టేకుమట్ల కృష్ణ, ఉపాధ్యక్షులు రావుల వెంకటేశం, వెంకన్న, మహేష్, శ్రీను, రమేష్ తదితరులు ఉన్నారు.

మృతుల కుటుంబాలకు పరామర్శ

కేతేపల్లి : మండలంలోని గుడివాడ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చౌగోని అగ్గిరాములు, చిత్తలూరి వెంకన్నలు అనారోగ్యంతో సోమవారం మృతి చెందారు. ఈ మేరకు మాజీ ఎంపీపీ రాచకొండ యాదగిరి పలువురు కాంగ్రెస్ నాయకులు ఇరువురి మృతదేహాలపై పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కదిరె శ్రవణ్, చిత్తలూరి వెంకటయ్య, గోలి క్రిష్ణయ్య, కోనేటి ఎల్లయ్య, ఏపూరి జగన్నాథం గుండగోని సైదులు, చిత్తలూరి రామచంద్రు, రాచకొండ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

వేణుగోపాల్‌రావుకు నివాళి



వేణుగోపాల్‌రావు మృత దేహం వద్ద నివాళులర్పిస్తున్న జనశక్తి నేత అమర్, విమలక్క

నకిరేకల్ : పట్టణంలోని చీమలగడ్డలో నివాసం ఉంటున్న రిటైర్డు ఉద్యోగి పోడుగంటి వేణుగోపాల్ రావు (65) అనారోగ్యంతో సోమవారం మృతి చెందారు. ఆయన మృత దేహన్ని జనశక్తి నేత అమర్, అరుణోదయ సమాఖ్య నాయకురాలు విమలక్క, పల్స గిరిలు సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు.

ఎమ్మెల్సీ సత్యంకు సన్మానం

మునుగోడు : ఇటీవల ఎమ్మెల్యేల కోటా ఎమ్మెల్సీగా ఎన్నికైన నెల్లికంటి సత్యంను వివిధ పార్టీ నాయకులు, కార్యకర్తలు సోమవారం పూలమాల, శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అభివృద్ధికి ఆమెడ దూరంలో ఉన్న మునుగోడును అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషి చేయాలని కోరారు. శుభాకాంక్షలు తెలిపినవారిలో కాంగ్రెస్, సీపీఐ, బీఆర్ఎస్ పార్టీల నాయకులతో పాటు యాదవ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

భక్తి శ్రద్ధలతో రంజాన్ వేడుకలు

సాక్షి, నెట్‌వర్క్ : పవిత్ర రంజాన్ పండుగను ముస్లింలు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఈద్గాల వద్దకు పెద్ద సంఖ్యలో చేరుకొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం ఒకరికొకరు ఆలింగనం చేసుకుని ఈద్ ముబారక్ తెలుపుకున్నారు. ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలను పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు తెలిపారు.





నల్లగొండ ఈద్గాలో మాట్లాడుతున్న మత గురువు మౌలానా ఎహసానొద్దీన్, హాజరైన ముస్లింలు



ముస్లింలకు శుభాకాంక్షలు తెలియజేస్తున్న టీఎన్జీఓ జిల్లా అధ్యక్షుడు మురళి, ఇతర నాయకులు



చండూరులో..



ముస్లింలకు శుభాకాంక్షలు తెలుపుతున్న ఎస్పీ శరత్ చంద్ర పవార్



ముస్లింలకు శుభాకాంక్షలు తెలుపుతున్న అదనపు కలెక్టర్ శ్రీనివాస్



రామగిరి : ముస్లింలకు శుభాకాంక్షలు తెలుపుతున్న మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి, తదితరులు



నకిరేకల్ : రంజాన్ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే వేముల వీరేశం



చిట్యాల పట్టణ కేంద్రంలో..



తిప్పర్తి : ఈద్గా వద్ద..



కనగల్ : ఈద్గా వద్ద ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు



కట్టంగూరు : అయిటిపాములలో..



మునుగోడు : రంజాన్ వేడుకల్లో కాంగ్రెస్ నాయకులు



కేతేపల్లి : కొర్లపహాడ్‌లో..



మర్రిగూడెం : దామెరభీమనపల్లిలో..

నేడు కనగల్‌లో మంత్రి కోమటిరెడ్డి పర్యటన

కనగల్ : మండల పరిధిలోని జి ఎడవల్లిలో తెలంగాణ ప్రభుత్వం రేషన్ దుకాణాల ద్వారా పంపిణీ చేయనున్న సన్నబియ్యం పంపిణీ పథకాన్ని రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడి మంగళవారం ప్రారంభించనున్నట్లు ఆ పార్టీ మండల అధ్యక్షుడు గడ్డం అనూప్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ నర్సింగ్ శ్రీనివాస్ గౌడ్ లు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. అనంతరం మధ్యాహ్నం 12 గంటలకు గ్రామంలో ఏర్పాటు చేసిన ఐకెపీ సెంటర్‌ను ప్రారంభించి రూ. 4కోట్లతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేయనున్నట్లు తెలిపారు. ఉన్న మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

ప్రజా ధర్నాను జయప్రదం చేయాలి

నకిరేకల్ : కేంద్రం ప్రభుత్వం ఆపరేషన్ కగార్ ఉపసంహరణకు ఈనెల 8న హైదరాబాద్ ఇందిరా పార్క్ వద్ద సీపీఐ (ఎంఎల్) న్యూడెమాక్రసీ పార్టీ ఆధ్వర్యంలో జరుగుతున్న ప్రజా ధర్నాను జయప్రదం చేయాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి సాగర్, ఏఐకేఎంఎస్ జిల్లా ప్రధాన కార్యర్శి అంబటి చిరంజీలు జయప్రదం చేయాలని కోరారు. నకిరేకల్ పట్టణంలోని యానాల మల్లారెడ్డి స్మారక భవనంలో సోమవారం ఆ ధర్నా ను జయప్రదం చేయాలని రూపొందించిన ప్రచార పోస్టర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. ఈకార్యక్రమంలో నాయకులు బండారి వెంకన్న, పిట్టల అనిల్, పోలే పవన్ నగేష్, కోటి రాములు, రామయ్య, రంగయ్య, వెంకటాద్రి తదితరులు పాల్గొన్నారు.

ఈద్గా వద్ద బందోబస్తును పరిశీలించిన ఎస్పీ



బందోబస్తు ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎస్పీ

నల్లగొండ : రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని మునుగోడు రోడ్డు ఈద్గాను సోమవారం జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ సందర్శించి బందోబస్తు ఏర్పాట్లు పర్యవేక్షించారు. ప్రార్థన మందిరాలు వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పండుగ ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకొనేందుకు జిల్లా వ్యాప్తంగా పటిష్ట పోలీస్ బందోబస్త్ ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.

కొనసాగుతున్న ఎన్ఎస్ఎస్ శిక్షణ శిబిరం



చండూరు : కస్తాలలో వీధులను శుభ్రం చేస్తున్న డిగ్రీ కళాశాల విద్యార్థులు



నకిరేకల్ : ఎన్ఎస్ఎస్ శిబిరం ప్రారంభించి మాట్లాడుతున్న డాక్టర్ బెల్లి యాదయ్య

రామగిరి(నల్లగొండ) : మహాత్మాగాంధీ యూనివర్సిటీ సైన్స్ కళాశాల ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో నాలుగో రోజు శిక్షణ శిబిరం మండలంలోని అన్నెపర్తిలో కొనసాగుతుంది. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల ఆవరణలో చెట్లకు పాదులు తీసి, వంట గది శుభ్రం చేశారు. అనంతరం రైల్వే స్టేషన్ ఆవరణ శుభ్రపరిచారు. గ్రామస్తులు బాణాల సత్తిరెడ్డి ఎన్ఎస్ఎస్ వలంటీర్లను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ బొడ్డు వీరాస్వామి, వలంటీర్స్ తదితరులు పాల్గొన్నారు.

కస్తాలలో ఎన్ఎస్ఎస్ శిబిరం

చండూర్ : కస్తాల గ్రామంలో చండూర్ డిగ్రీ కళాశాల విద్యార్థులు ఎన్ఎస్ఎస్ శిబిరంలో భాగంగా మార్చి 27 నుంచి శుభ్రత కార్యాక్రమాలు నిర్వహిస్తూ ఉన్నారు. సోమవారం వీధులను శుభ్రం చేసిన తర్వాత గ్రామ కూడలిలో డ్రగ్స్‌పై అవగాహన కల్పించారు. వాటి వల్ల కలిగే అనర్థాలను వివరించారు.ఈకార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ ఘణశ్యామ్, ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ శ్రీనివాస్, బాలసైదులు, వెంకన్న వలంటీర్లు పాల్గొన్నారు.

గ్రామీణ జీవితాన్ని అధ్యయనం చేయాలి

నకిరేకల్ : గ్రామీణ ప్రజల జీవితాన్ని అధ్యయనం చేయడం, ప్రజలను దగ్గరగా విద్యాలక్ష్యాలతో అనుసంధానించి పరిశీలించాలని నకిరేకల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బెల్లి యాదయ్య సూచించారు. నకిరేకల్ మండలంలోని ఓగోడు గ్రామంలో వారం రోజుల పాటు నిర్వహిస్తున్న ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ శిబిరాన్ని సోమవారం ఆయన ప్రారంభించి విద్యార్థులనుద్దేశించి మాట్లాడారు. ఈకార్యక్రమంలో ప్రోగాం అధాకారిని కె.హరిత, అధ్యాపకులు శ్రీనివాసాచారి, శంకర్, శ్రీను, సతీష శివ శంకర్, నర్సింహ్మాచారి, స్థానికులు సైదయ్య, పాల్గొన్నారు.

జేవీవీ కృషి అభినందనీయం

నకిరేకల్ : కూల్ డ్రింక్స్‌ను నిషేదించడానికి కృషి చేస్తున్న జేవీవీ(జన విజ్ఞాన వేదిక) కృషి అభినందనీయమని హైదరాబాద్ సీఐ ముక్బుల్ జానీ అన్నారు. స్థానిక పన్నాల గూడెంలో జేవీవీ ఏర్పాటు చేసిన చలి వేంద్రం వద్ద రంజాన్ పండుగను పురస్కరించుకుని మజ్జిగను సోమవారం ఆయన పంపిణీ చేసి మాట్లాడారు. కార్బోనేటెడ్ శీతల పానీయాలను మానేసి సహజ పానీయాలను సేవించాలన్నారు. ఈకార్యక్రమంలో జేవీవీ రాష్ట కమిటీ సభ్యుడు కనుకుంట్ల విద్యాసాగర్‌రెడ్డి, వేదిక ప్రతినిధులు గంగాదరి చంద్రయ్య పాల్గొన్నారు.



మజ్జిగను పంపిణీ చేస్తున్న సీఐ జాని

కాల్వకు గండ్లు పెడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలి

శాలిగౌరారం : మూసీ నది నుంచి శాలిగౌరారం ప్రాజెక్టులోకి వరదనీరు వచ్చే రాచకాల్వకు గండ్లు పెట్టి చేపల చెరువులను నింపుకుంటున్న వారిపై వారిపై చర్యలు తీసుకోవాలని రైతు ప్రతినిధి చామల వెంకటరమణారెడ్డి, శాలిగౌరారం వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పడాల రమేశ్‌లు అన్నారు. మూసీనది వరదనీటితో ప్రవహిస్తున్న శాలిగౌరారం ప్రాజెక్టు రాచకాల్వను ప్రాజెక్టు నుంచి నార్కట్‌పల్లి మండలం అమ్మనబోలు వరకు సోమవారం వారు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు ఇక్కడ విలేకరులతో మాట్లాడారు. నార్కట్‌పల్లి మండలం అమ్మనబోలు శివారులో రాచకాల్వ వెంట ఉన్న భూములలో చేపల వ్యాపారులు పదుల సంఖ్యలో చేపల చెరువులను నిర్మించారన్నారు. ఆయా చెరువుల్లోకి రాచకాల్వకు గండ్లు పెట్టి రాచ కాల్వలో ప్రవహించే వరదనీటిని అక్రమంగా తరలించి చేపల చెరువులను నింపుతున్నారన్నారు. దీంతో శాలిగౌరారం ప్రాజెక్టులోకి రాచకాల్వ ద్వారా వరదనీరు వచ్చి చేరడం అసాధ్యంగా మారిందన్నారు. ఇటీవలే ప్రాజెక్టు ఆయకట్టు రైతులు రాచ కాల్వలో శ్రమదానంతో చెత్తచెదారాన్ని తొలగించడంతో రాచకాల్వ ద్వారా వరదనీరు ప్రవహిస్తుందన్నారు. కానీ చేపల చెరువుల యజమానులు యథేచ్ఛగా అక్రమంగా నీటిని తరలించడంతో వరదనీరు అమ్మనబోలు శివారును దాటడం లేదన్నారు. నీటి పారుదలశాఖ ఉన్నతాధికారులు చర్యలు తీసుకొని చేపల చెరువులను నింపేందుకు రాచ కాల్వకు పెట్టిన గండ్లను పూడ్చివేసి శాలిగౌరారం ప్రాజెక్టులోకి మూసీ వరదనీరు వచ్చేలా చూడాలని కోరుతున్నారు.



కాల్వ గండిని మూసివేస్తున్న రైతులు

నెరవేరనున్న సొంతింటి కల



తేలకంటిగూడెంలో నిర్మాణ దశలో ఉన్న ఇందిరమ్మ ఇళ్లు

- కనగల్ మండలంలో పైలట్ ప్రాజెక్టుగా తేలకంటిగూడెం
- గ్రామంలో 101 మందికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు

కనగల్ : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా సొంతింటి కల నెరవేరుతుండడంతో లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కనగల్ మండలంలోని తేలకంటిగూడెం గ్రామపంచాయతీని ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకంలో పైలట్ గ్రామంగా ఎంపిక చేసింది. ఇందులో భాగంగా 101 మంది అర్హులను గుర్తించి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు పత్రాలను అధికారులు, ప్రజాప్రతినిధులు అందజేశారు. ప్రభుత్వ నిబంధనల మేరకు సింగిల్ బెడ్ రూం, కిచెన్, హాల్‌తో ఇంటి నిర్మాణం చేసుకోవాల్సి ఉంటుంది. ఇందుకుగాను ఇంటికి బేస్‌మెంట్ లెవల్ పూర్తయిన వెంటనే రూ.లక్ష, రూఫ్‌లెవల్ స్థాయిలో మరో రూ.లక్ష, స్లాబ్ లెవల్ పూర్తయిన తర్వాత రూ.2లక్షలు, ప్లాస్టింగ్, కలరింగ్ పూర్తయిన తర్వాత మరో రూ.లక్ష చెల్లిస్తామని సంబంధిత అధికారులు లబ్ధిదారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి వెల్ల డించారు.

పనులు ప్రారంభం..

ఇళ్లు మంజూరైన లబ్ధిదారులు అధికారుల సూచనల మేరకు ఇంటి నిర్మాణ పనులను ప్రారంభించారు. గ్రామంలో 101 మందికి ఇళ్లు మంజూరు కాగా ప్రస్తుతం 15మంది ఇంటి నిర్మాణ పనులు పునాది దశలో ఉన్నాయి. 25 ఇళ్లు బేస్‌మెంట్ లెవల్ వరకు పూర్తయ్యాయి.

పూరి గుడిసెలో జీవించేవాళ్లం



మాకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు కావడం సంతోషంగా ఉంది. నిన్నటి వరకు పూరి గుడిసెలో జీవనం సాగించడం ఇబ్బందికరంగా ఉండేది. వర్షం వస్తే ఇళ్లంతా కురిసేది. గత ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన మాట ప్రకారం మాకు ఇల్లు మంజూరు చేసి సొంతింటి కల నెరవేర్చిన మంత్రి మేలు మరువలేము.

– మునగాల సైదమ్మ, తేలకంటిగూడెం

నిబంధనల మేరకే ఇళ్ల నిర్మాణాలు

ప్రభుత్వ నిబంధనల మేరకు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం జరుగుతోంది. ఇళ్ల నిర్మాణంపై ఇద్దరు మేస్త్రీలకు శిక్షణ ఇచ్చాం. ఇళ్ల నిర్మాణంలో ఎక్కడ రాజీ పడేది లేదు. మధ్యవర్తుల ప్రమేయం ఉండదు. ప్రతి లబ్ధిదారుడికి రూ.5 లక్షల వరకు విడతల వారీగా చెల్లిస్తాం.

– వెంకటేశ్వర్లు హౌసింగ్ ఏఈ, కనగల్

సమాజాన్ని పరిరక్షించడంలో ముందుండాలి



కవులను సన్మానిస్తున్న ఎమ్మెల్యే వేముల వీరేశం

నకిరేకల్ : ప్రస్తుత సమాజంలో పెరిగిపోతున్న అమానవీయ పోకడలను మాయమవుతున్న విలువలను నుంచి సమాజాన్ని పరిరక్షించడంలో కవులు ముందుండాలని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం తన క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కవి సమ్మేళనంలో కవులను సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో కవులు, కళాకారులు పాత్ర మరువలేనదన్నారు. నకిరేకల్‌లో వట్టికోట ఆళ్వార్ స్వామి స్మారక కేంద్రం ఏర్పాటు కోసం కృషి చేస్తానని చెప్పారు. బీసీ ఫైనాన్స్ మాజీ చైర్మన్ పూజర్ల శంభయ్య అధ్యక్షతన నిర్వహించిన ఈకార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ చౌగోని రజితా శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎంపీపీ చామల శ్రీనివాస్, పీఏసీఎస్ చైర్మన్ నాగులంచ వేంకటేశ్వరరావు,కవులు బెల్లి యాదయ్య, యానాల ఇంద్రాసేనారెడ్డి, కుంచం నగేష్, చిత్తలురు సత్తయ్య, బండారి శంకర్, శ్రవణ్‌కుమార్, సాగర్ల సత్తయ్య, తుల శ్రీను, బానుశ్రీ కోత్వాల్, సారంగి వెంకన్న, పోడి శెటి శంకర్, పాల్గొన్నారు.

వ్యవసాయాధికారుల ఫోన్ నంబర్ల మార్పు



నల్లగొండ అగ్రికల్చర్ : వ్యవసాయ శాఖ అధికారుల ఫోన్ నంబర్లు మారాయని.. ఈ నంబర్లు మంగళవారం నుంచి వినియోగంలో ఉంటాయని జిల్లా వ్యవసాయాధికారి పాల్యాయి శ్రవణ్‌కుమార్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. రైతులు ఈ విషయాన్ని గమనించాలని సూచించారు.

ఫోన్ నంబర్	హోదా	అధికారిపేరు
8977751294	డీఏఓ	పి. శ్రవణ్‌కుమార్
8977751295	ఏడీఏ-టీ	---
8977751296	ఏఓటెక్1	కీర్తి
8977751297	ఏఓటెక్2	స్టెఫిగ్రాఫ్
8977751298	ఏఓటెక్3	కనకదుర్గ
8977751304	ఏఓటెక్4	ఉమారాణి
8977751305	ఏఓ	అబ్దుల్ మన్నన్
8977751306	ఏడీఏ-దేవరకొండ	శ్రీలక్ష్మి
8977751307	ఏఓటెక్ దేవరకొండ	హేమలత
8977751308	ఏఓ చందంపేట	లక్పతి
8977751309	ఏఓ చింతపల్లి	పి. శ్రవణ్‌కుమారి
8977751310	ఏఓ దేవరకొండ	కె.రవికుమార్
8977751311	ఏఓ గుండ్లపల్లి	షేక్ రహానా
8977751327	ఏహో కె.మల్లేపల్లి	జానకిరాములు
8977751328	ఏహో నేరడుగొమ్ము	ఆర్.యాదగిరి
8977751329	ఏహో పీఏపల్లి	రావుల పాండు
8977751330	హాలియా ఏడీఏ	టి. వెంకట్‌రవీందర్
8977751342	ఏహోటెక్ హాలియా	పి.జానకి
8977751343	ఏఓ అనుముల	ఎం.సరిత
8977751344	ఏఓ గుర్రంపోడు	కె.మాధవరెడ్డి
8977751348	ఏఓ నిడమనూరు	ఎం.మునిక్రిష్ణయ్య
8977751349	ఏఓ పెద్దవూర	ఎల్.సందీప్‌కుమార్
8977751350	ఏఓ టి.సాగర్	జి. హర్షిత
8977751357	ఏఓ త్రిపురారం	పార్వతీచౌహాన్
8977751358	ఏడీఏ మిర్యాలగూడ	భూక్యా దేవ్‌సింగ్
8977751359	ఏఓ టెక్	-
8977751360	ఏఓ ఏడీపల్లి	జి.సరిత
8977751366	ఏఓ దామరచర్ల	ఎం.రుపేంద్రమణి
8977751367	ఏఓమాడ్గులపల్లి	ఎం.శివరాంకుమార్
8977751368	ఏఓ మిర్యాలగూడ	డి.సైదానాయక్
8977751369	ఏఓ వేములపల్లి	ఆర్.కిషోర్‌నాయక్
8977751370	ఏడీఏ. మునుగోడు	జి.వేణుగోపాల్
8977751371	ఏఓటెక్ మునుగోడు	పి.మల్లేష్
8977751372	ఏఓ చండూరు	వి.చంద్రిక
8977751400	ఏఓ గట్టుప్పల్	పైల రేవతి
8977751411	ఏఓ మర్రిగూడ	సహాస్
8977751412	ఏఓ మునుగోడు	పద్మజ
8977751413	ఏఓ నాంపల్లి	జి.శివ
8977751426	ఏఓ చిట్యాల	పి.గిరిబాబు
8977751427	ఏడీఏ నకిరేకల్	జానిమియా
8977751428	ఏఓ టెక్ నకిరేకల్	-
8977751429	ఏఓ. కట్టంగూర్	వై.గిరిప్రసాద్
8977751430	ఏఓ. కేతేపల్లి	జి.పురుషోత్తం
8977751431	ఏఓ. నకిరేకల్	జానిమియా
8977751432	ఏఓ. నార్కట్‌పల్లి	కె.గౌతమ్
8977751448	ఎఓ. శాలిగౌరారం	ఎస్.సౌమ్యశ్రుతి
8977751449	ఏడీఏ. నల్లగొండ	పి.శ్రవణ్‌కుమార్
8977751450	ఏఓ టెక్ నల్లగొండ	ఆర్.సంగీత
8977751451	ఏఓ. కనగల్	అమరేందర్‌గౌడ్
8977751452	ఏఓ. నల్లగొండ	సుంకోజు శ్రీనివాస్
8977751457	ఏఓ. తిప్పర్తి	సన్నిరాజ్
8977751458	డీడీఏ ఎఫ్‌టీసీనల్లగొండ	సుదర్శిని
8977751459	ఏడీఏఎఫ్‌టీసీనల్లగొండ	వీరప్పన్
8977751479	ఏడీఏ సీడ్‌పొండింది	నివేదిత
897751480	ఏడీఏఎస్‌టీఎల్‌మిర్యాలగూడ	నాగమణి
897751506	ఏఓ ఎఫ్‌టీసీ1	గిరిప్రసాద్
897751507	ఏఓఎఫ్‌టిసి2	సుమన్‌రామన్
897751508	ఏఓఎఫ్‌టీసీ3	ఎస్.సృజన